APTEL /25/A2478

# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 45 గుంటూరు, శనివారం 25-10-2025 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349




# దుబాయ్ ఆర్థిక మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ...

**అమరావతి, క్రైమ్ కౌంటర్ న్యూస్: అక్టోబర్ 24 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యూఏఈ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. దుబాయ్‌లో మూడో రోజు పర్యటనలో భాగంగా యూఏఈ ఆర్థిక వ్యవహారాలు, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. యూఏఈ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య వాణిజ్య బంధం పెంచుకునే అంశంపై ఇరువురు నేతల మధ్య చర్చ జరిగింది. ప్రస్తుతం భారత్- యూఏఈ దేశాలు నాలెడ్జ్ ఎకానమీపై దృష్టి పెట్టే అంశంపై ఇరువురు నేతలు చర్చించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా పాలన, పౌరసేవలను మరింత మెరుగ్గా అందించే అంశంపై భేటీలో మాట్లాడారు. సాంకేతికంగా పౌరసేవ లు, పాలనా అంశాల్లోని అత్యుత్తమ విధానాలను ఆర్టీజీఎస్ ద్వారా ఇచ్చిపు చ్చుకునే అంశంపై యూఏఈ ఆర్థిక శాఖ మంత్రి వివరించారు. స్టార్టప్‌లు, పరిశోధనా సంస్థలకు నిధులు ఇవ్వటం ద్వారా ఏపీని నాలెడ్జ్ ఎకానమీగా ప్రోత్సహించే అంశంలో దుబాయ్ సిలికాన్ ఓయాసియా తీసుకున్న చర్యలపైనా సమావేశంలో ఇరువురు నేతలు మాట్లాడారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో కొత్త ఆవిష్కరణలు, స్టార్టప్‌లను ప్రోత్సహించేలా అమరావతిలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్- దుబాయ్ సిలికాన్ ఓయాసియా మధ్య కొత్త భాగస్వామ్యాలను ఏర్పాటు చేసే అంశంపై అంగీకారం తెలిపారు. ఆహార భద్రత అంశంపై ఆంధ్రప్ర దేశ్‌తో కలిసి పనిచేసేందుకు, కొత్త అవకా శాలను అన్వేషించే అంశాన్ని ప్రస్తావించారు యూఏఈ ఆర్థిక వ్యవహారాల మంత్రి. లాజిస్టిక్స్, రవాణా, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులు, నూతన భాగ స్వామ్యాల ఏర్పాటుపై సీఎం చంద్రబా బు, యూఏఈ ఆర్థిక వ్యవహారాల మంత్రి చర్చించారు. అలాగే, యూఏఈ పర్యటనలో చివరిరోజు గల్ఫ్ దేశాల్లోని తెలుగు ప్రజల తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమా వేశం అయ్యారు. అలాగే, దుబాయ్ లోని లీ మెరిడియన్ హొటల్‌లో తెలుగు డయాస్పోరా సమావేశం ఇవాళ(శుక్రవారం) జరిగింది. ఏపీ ఎన్నార్టీ సమన్వయంతో గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలుగు వారితో మాట్లాడారు ముఖ్య మంత్రి. తెలుగు డయాస్పోరా కార్యక్ర మంలో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున యూఏఈలోని తెలుగు ప్రజలు రిజిస్ట్రేష న్లు చేసుకున్నారు. కువైట్, సౌదీ అరేబి యా, ఒమన్, ఖతార్, బహ్రెయిన్ దేశాల నుంచి కూడా కార్యక్రమానికి తెలుగు ప్రజలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు.

**తెలుగు జాతికి తిరుగే లేదు..**

తెలుగు జాతికి తిరుగే లేదని. ప్రపంచం లో తెలుగు జాతి నెంబర్ వన్‌గా తయారవుతుందని ఉద్ఘాటించారు.

2లో

# పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్



**కృష్ణా, క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 24 :** అటవీ శాఖ సిబ్బంది భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. అడవుల ఆక్రమణలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఇవాళ(శుక్రవారం) కృష్ణా జిల్లాలోని కొండపావులూరులోని జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆవరణలో అటవీ శాఖ అధికారులకు రాష్ట్ర స్థాయి వర్క్‌షాపు నిర్వహించారు.

**ఎకో టూరిజానికి ప్రోత్సాహం..**

ఈ వర్క్‌షాపుకి ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. గ్రేట్ గ్రీన్‌వాల్ ప్రచార పోస్టర్లు అధికారులతో కలిసి ఆవిష్కరించారు పవన్ కల్యాణ్. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడారు. శేషాచలం అడవుల్లో ఎర్రచందనం విత్తనాలు చల్లించేందుకు ప్రణాళిక చేస్తున్నామని పేర్కొన్నారు. దేశ అవసరాలకు తగిన కలపని ఏపీ నుంచి అందిద్దామని సూచించారు. ఎకో టూరిజం ప్రోత్సాహంతో గిరిజన యువతకు ఉపాధి లభిస్తోందని చెప్పుకొ చ్చారు. అటవీ శాఖను ఆదాయా ర్జన శాఖగా తయారు చేయాలని అధికారులకి దిశానిర్దేశం చేశారు. గ్రేట్ గ్రీన్ వాల్ ఏపీకి వరం కావాలని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

**ఆ ఘటనపై పవన్ కల్యాణ్ ప్రగాఢ సానుభూతి..**

మరోవైపు.. తిరుపతి జిల్లా వేదాంతపురం వద్ద స్వర్ణముఖి నదిలో నలుగురు యువకులు గల్లంతయ్యారు. ఈ ఘటనపై పవన్ కల్యాణ్ స్పందించారు. ఈ దుర్ఘటన తనకు తీవ్ర ఆవేదన కలిగించిందని తెలిపారు. నలుగురు యువకులు గల్లంతవగా, ఒకరి మృతదేహం లభ్యమైందని అధికారులు సమాచారం ఇచ్చారని చెప్పుకొచ్చారు. గల్లంతైన వారి జాడ కనిపెట్టేందుకు చేపట్టిన చర్యలని అధికారులు వివరిం చారని అన్నారు. ఈ సందర్భ ంగా మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వర్షాలు కురుస్తున్న సమయమిదని... నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహిస్తాయని... వాటిలో ఈతకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అధికారులు నీటి ప్రవాహాల దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

# వెంకయ్యనాయుడు పరామర్శ



**ఇంటర్నెట్ డెస్క్, క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 24 :** కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు బాధిత కుటుంబాలతో ఫోన్ లో మాట్లాడి ఓదార్చారు. అనంతరం కర్నూలు అధికారులతో మాట్లాడి ఘటన గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ బస్సులో మంటలు చెలరేగి 20మంది సజీవ దహనమైన సంగతి తెలిసిందే. ప్రమాదానికి సంబంధించిన వార్త తెలిసి వెంకయ్య నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ సహా ఇతర అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ప్రస్తుత పరిస్థితి గురించి ఆరా తీశారు.

బాధిత కుటుంబాలకు అందుబాటులో ఉండాలని, మానవతా దృక్పథంతో వారికి సహకారం అందించాలని అధికారులకు మాజీ ఉపరాష్ట్రపతి సూచించారు. కాగా, ఈ ప్రమాదంలో నెల్లూరు జిల్లా వింజమూరు తాలూకా గోళ్లవారిపల్లెకు చెందిన నలుగురు మృత్యువాత పడ్డారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు సజీవదహనం అయ్యారు. ఈ నేపథ్యంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు వెంకయ్యనాయుడు. అనంతరం బాధిత కుటుంబసభ్యులతోనూ ఫోన్ లో మాట్లాడి పరామర్శించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని ఏపీ ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. మృతుల కుటుంబాలకి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# బస్సు ప్రమాదంపై అన్ని కోణాల్లో విచారణ: అనిత

**కర్నూలు, క్రైమ్ కౌంటర్ న్యూస్ అక్టోబర్ 24 :** ఏపీలో విషాద ఘటన చోటు చేసుకుంది. కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదంలో పలువురు ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై వెంటనే అప్రమత్తమైన ప్రభుత్వ యంత్రాంగం ఘటనా స్థలంలో సహాయక చర్యలు ముమ్మరం చేసింది. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందజేయాలని ఏపీ సీఎం

2లో

# పారిశ్రామికవేత్తలకు లోకేష్ ఆహ్వానం

**అమరావతి, క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 24 :** రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన ఆరవ రోజుకు చేరుకుంది. రాష్ట్రానికి పెద్ద మొత్తంలో పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా ఆస్ట్రేలియాలో మంత్రి పర్యటన కొనసాగుతోంది. ఇప్పటికే వివిధ సంస్థలు, యూనివర్సిటీ ప్రతినిధులతో లోకేష్ సమావేశమయ్యారు. తాజాగా మెల్‌బోర్న్‌లో నిర్వహించిన సీఐఐ పార్ట నర్‌షిప్ సమ్మిట్ రోడ్ షోలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సుకు రావాల్సిందిగా పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. ఏపీకి గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల



నిరంతర శ్రమ ఉందని ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. 'మాతో చేతులు కలిపిన తర్వాత మీ ప్రాజెక్ట్ కాదు.. మన ప్రాజెక్ట్' అంటూ పేర్కొన్నారు. ఏపీకి 16 నెలల్లోనే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆరంభం మాత్రమే అని చెప్పుకొ చ్చారు. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ రెండో స్థానంలో ఉందన్నారు. విశాఖపట్నం ఎకనామిక్ కారిడార్ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటోందని మంత్రి వెల్లడించారు. అంతకు ముందు ఆస్ట్రేడ్ ఎగ్జిక్యూటివ్స్ రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి లోకేష్ పాల్గొని ప్రసంగించారు. 2047 నాటికి గ్లోబల్ ఎకనామిక్ పవర్ హౌస్‌గా ఆంధ్రప్రదేశ్ మారబోతోందని అన్నారు. 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా వేగంగా అడుగులు వేస్తోందని తెలిపారు. జనవరి నుంచి అమరావతిలో క్వాంటమ్ కంప్యూటర్ సేవలు అందుబాటులోకి రానున్నట్లు మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# జగన్‌పై నుడా చైర్మన్ ఫైర్

**నెల్లూరు, క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 24 :** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. దొంగలు పడిన ఆరు నెలలకు కుక్కలు మొరిగినట్లు జగన్ తీరు ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. తాగి అసెంబ్లీకి వచ్చారని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణను విమర్శలు చేశాడు సైకో జగన్ అంటూ మండిపడ్డారు. దీన్ని బట్టి జగన్ మానసిక పరిస్థితి బాగోలేదని అర్థం అవుతోందన్నారు. బాలకృష్ణ అభిమానిని అని గతంలో చెప్పిన జగన్.. ఇప్పుడు రాజకీయాల్లో నిలబడలేక ఇటువంటి అబద్ధపు విమర్శలు చేస్తున్నారంటూ ఫైర్ అయ్యారు. చంద్రబాబును ఎదుర్కోలేక, అభివృద్ధి పనులు చూసి ఓర్చుకోలేక.. బాలకృష్ణను తాగుబోతు అని విమర్శలు చేశారని మండిపడ్డారు. బ్రాండ్ ఇమేజ్ ఉన్న నాయకుడు బాలయ్య అని.. బాలకృష్ణ పేరు ఎత్తే అర్హత జగన్‌కు లేదన్నారు. అవినీతి మచ్చ లేని నాయకుడు బాలకృష్ణ

2లో



# ప్రైవేట్ ట్రావెల్స్‌కు సీఎం వార్నింగ్



**అమరావతి, క్రైమ్ కౌంటర్ న్యూస్ : అక్టోబర్ 24 :** కర్నూలు బస్సు ప్రమాదంపై సీఎం చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇతర రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, అధికారులతో సమగ్ర విచారణకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. మృతుల వివరాలు గుర్తించి కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా వైద్యశాఖకు సూచనలు చేశారు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై ఫిట్‌నెస్, సేఫ్టీ , పర్మిట్ తనిఖీలకు ముఖ్యమంత్రి ఆదేశిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. అన్ని జిల్లాల్లో బస్సుల్లో సాంకేతిక తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖకు

2లో

# దుబాయ్ ఆర్థిక మంత్రితో సీఎం చంద్రబాబు భేటీ.. పెట్టుబడులపై చర్చ

వాళ్లు మైక్రోసాఫ్ట్ కంపెనీ సీఈఓగా ఉన్నారని గుర్తుచేశారు. 2024 ఎన్నికల్లో కూటమి కోసం ప్రవాసాం ధ్రులంతా తపించి గెలిపించా రని చెప్పు కొచ్చారు. గల్ఫ్ దేశాల నుంచి తెలు గు ప్రజలు తరలివచ్చి తెలుగు డయా స్పోరా కు హాజరు కావటం ఆనందాన్ని కలిగి స్తోందని తెలిపారు. అబుదాబీ, దుబా య్ ఆయిల్ ఎకానమీ నుంచి పర్యాటకం, నాలెడ్జి ఎకానమీ దిశగా నడుస్తున్నాయని వివరించారు. 1.50 లక్షల హొటల్ రూములతో ఆతిథ్య రంగానికి పెద్ద ఎత్తున ఆదాయాన్ని ఆర్జించి పెడుతోందని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

ప్రతీ ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త..

గతంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకువస్తే ఇప్పుడు ఏపీలోని విశాఖపట్నానికి గూగుల్ తీసుకువస్తున్నామని ఉద్ఘాటించారు. దేశంలో క్వాంటం వ్యాలీ ఉండే ఏకైక ప్రాంతం కూడా ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని నొక్కిచెప్పారు. ప్రతీ ఇంటికీ ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసి లక్ష్యాన్ని సాధిస్తామని తెలిపారు. ఐటీ, కమ్యూనికేషన్ల రంగంలో విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకుంటున్నామని వివరించారు. సాంకేతికత ద్వారా పాలన అందించేలా వాట్సాప్ ద్వారా 730కి పైగా పౌర సేవలు అందిస్తున్నామని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని చెప్పుకొచ్చారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ విశాఖపట్నంలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# జగన్‌పై నుడా చైర్మన్ ఫైర్

అని పేర్కొన్నారు. వేలాది మంది పేద ప్రజలకు జగన్ బ్రాండ్ మందు తాగించారని ఆరోపించారు. పేదల కుటుంబాల్లో చీకట్లు నింపారని... ఆ డబ్బు ఏమి చేసుకుంటారంటూ జగన్‌ను ప్రశ్నించారు.

అమెరికా తరువాత భారత దేశానికి వచ్చిన గూగుల్ సంస్థను కూడా విమర్శిస్తున్నారంటూ మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్ ఒక్క కంపెనీ కూడా తీసుకురాలేదన్నారు. సైకోలా జగన్, ఆ పార్టీ ఎమ్మెల్యేలు కలిసి రాష్ట్రంలో అధికారం చెలాయించారని విమర్శించారు. దాచుకోవడం, దోచుకోవడం, తినుకోవడమే జగన్ పాలన తీరన్నారు. జగన్ మానసిక తీరు బాగోలేదని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# ప్రైవేట్ ట్రావెల్స్‌కు సీఎం వార్నింగ్

ఆర్డర్స్ పాస్ చేశారు సీఎం. ప్రమాదానికి కారణం.. నిర్లక్ష్యమని తేలితే కఠిన చర్యలు తప్పవని ట్రావెల్స్ బస్సు యాజమాన్యానికి సీఎం హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రాధాన్యత, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం త్వరితగతిన అందిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితి సమీక్షిస్తున్నారని సీఎంకు తెలియజేశారు మంత్రి. అలాగే ప్రమాదానికి గురైన ప్రైవేట్ బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్ర ప్రజల భద్రతపై ఎలాంటి రాజీ ఉండదని సీఎం చంద్రబాబు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

## బస్సు ప్రమాదంపై అన్ని కోణాల్లో విచారణ: అనిత

చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా.. బస్సు ప్రమాద ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత వివరాలు వెల్లడించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఈ ప్రమాదంలో 17 మంది పెద్ద వాళ్లు %ొ% ఇద్దరు చిన్నపిల్లలు చనిపోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన వారిలో ఆరుగురు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు ఉన్నారని తెలిపారు. మొత్తం 39 మంది ప్రయాణికులు ఉన్నారని.. అరంఘర్ చౌరస్తాలో ఇద్దరు బస్సు ఎక్కి తర్వాత ఒకరు దిగిపోయినట్లు చెప్పారు. ఘటన జరిగిన వెంటనే పోలీస్ ఉన్నతాధికారులకు సమాచారం అందించారని తెలిపారు. ప్రస్తుతం బస్సు డ్రైవర్ పోలీసుల కస్టడీలో ఉన్నారని.. ఈ ఘటనపై కేసు నమోదు చేశామన్నారు. బాడీలు గుర్తు పట్టలేని విధంగా ఉన్నాయన్నారు. పది బృందాలు డీఎన్ఏ పరీక్షలు చేస్తున్నాయని తెలిపారు. అన్ని కోణాల్లో బస్సు ప్రమాద ఘటనను విచారిస్తున్నామని చెప్పారు. బస్సు ప్రమాదంపై హై పవర్ కమిటీ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి నివేదిక సమర్పిస్తామని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

కాగా.. ఈ ప్రమాదం నుంచి బయటపడి కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను హోంమంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పరామర్శించారు. ప్రమాదం ఏ విధంగా జరిగిందనే విషయంపై క్షతగాత్రులను అడిగి తెలుసుకున్నారు మంత్రి. బస్సు ప్రమాద ఘటనలో గాయపడిన వారిలో ఆరుగురు డిశ్చార్జ్ అవగా.. మరో ఐదుగురికి ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతోంది.

# మాచర్ల పట్టణ నూతన సిఐగా వెంకటరమణ బాధ్యతలు స్వీకరణ




**క్రైం కౌంటర్ న్యూస్ దుర్గి,పులిమెల మాణిక్యం.** మాచర్ల పట్టణ నూతన సిఐగా వెంకటరమణ గురువారం బాధ్యతలు చేపట్టారు.గతంలో ఆయన పట్టణ ఎస్ఐగా విధులు నిర్వహించి ఇటీవల పదోన్నతి పొందారు.ఈ సందర్భంగా సిఐ వెంకటరమణ మాట్లాడుతూ పట్టణం లో పటిష్ట లా అండ్ ఆర్డర్ కు కృషి చేస్తానన్నారు.లా లాండ్ ఆర్డర్ కు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. ముఖ్యంగా పట్టణంలో ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారి స్తామన్నారు.అలాగే చట్ట వ్యతిరేక కార్యక్రలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం తప్పదన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ వెంకటరమణను పట్టణ పోలీసులు,సిబ్బంది, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# శాంతి భద్రతల పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలన మరియు నేర నియంత్రణయే ప్రథమ కర్తవ్యంగా కార్డెన్ -సెర్చ్ ఆపరేషన్లు....

**క్రైమ్ కౌంటర్‌పల్నాడు జిల్లా బ్యూరో ఎం. రవి.పల్నాడు జిల్లా ముప్పాళ్ళ అక్టోబర్ 24 2025.** పల్నాడు జిల్లా ఎస్పీ శ్రీ బి.కృష్ణారావు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం ముప్పాళ్ళ పోలీస్ స్టేషన్ పరిధి మాదల గ్రామం నందు శాంతి భద్రతల పరిరక్షణ చర్యలలో భాగంగా సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే వారిని గుర్తించి ప్రజలకు మేమున్నాము అనే భరోసా కల్పిస్తూ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

ఈ కార్డెన్ %డ% సెర్చ్ కార్యక్రమం నందు రౌడీ షీటర్లు,ట్రబుల్ మాంగర్స్,పాత కేసుల లోని నిందితులపై ప్రత్యేక నిఘా... ఇళ్లు, పరిసర ప్రాంతాలలో విస్తృత తనిఖీలు చేపట్టారు.

ఈ తనిఖీ లలో గ్రామంలో సరైన పత్రాలు లేని 46 ద్విచక్ర వాహనాలు, కర్రలు, బరిసెలు, ఖాళీ సీసాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఫుడ్ పెట్రోలింగ్ చేస్తూ గ్రామస్తులతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.

అంతేకాకుండా... రౌడీషీటర్లు,ట్రబుల్ మాంగర్స్, అనుమానితులు మరియు పాత కేసుల లోని నిందితులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాత కేసుల నిందితుల తో సమావేశమై పాత పంథా కొనసాగించకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. గ్రామంలో రెండు వర్గాల మధ్య ఉన్నటువంటి విభేదాల కారణంగా గొడవలు సృష్టిస్తే సహించేది లేదని వారి మీద



కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి డి.ఎస్పి %వీ%. హనుమంతరావు గారు, సత్తెనపల్లి టౌన్ సిఐ %చీ%.నాగమల్లేశ్వర రావు గారు, సత్తెనపల్లి రూరల్ %ూ%.కిరణ్ గారు ఎస్సైలు మరియు 100 సిబ్బంది మంది పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖలో నకిలీ మద్యం గుర్తింపుకు ఎక్సైజ్ సురక్ష' యాప్ ప్రారంభం

## ప్రారంభించిన నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు




**క్రైమ్ కౌంటర్‌పల్నాడు జిల్లా బ్యూరో ఎం రవి** నరసరావుపేట శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు తన కార్యాలయంలో శుక్రవారం 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' మొబైల్ యాప్‌ను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖలో నకిలీ మద్యం గుర్తించడానికి ఈ యాప్‌ను ఎక్సైజ్ శాఖ అధికారులు అభివృద్ధి చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ప్రజల సురక్ష మరియు మద్య సంబంధిత నేరాలను అరికట్టడంలో ఈ యాప్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నరు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం నాణ్యత లేని నకిలీ మద్యాన్ని విక్రయించి కోట్లు సంపాదించారని, ఎంతోమంది ప్రజల ప్రాణాలను బలి తీసుకున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తూ అన్ని రంగాల్లో జాగ్రత్తలు తీసుకుంటుందని అన్నారు. నకిలీ మద్యాన్ని నిరోధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్ ని తీసుకొచ్చిందన్నారు. నకిలీ మద్యం వల్ల జరుగుతున్న హానులను దృష్టికి తీసుకుని, ఈ యాప్ ప్రారంభం చేయడం జరిగింది. ప్రజలు ఈ యాప్ ద్వారా మద్య బాటిల్స్‌పై %ు=% కోడ్ స్కాన్ చేసి, అసలైనదా, నకిలీదా అని తెలుసుకోవచ్చు. ఈ యాప్ ఆండ్రాయిడ్ మరియు ఐ ఓ ఎస్ ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులో ఉందని, దీని ద్వారా మద్యం యొక్క మూలం, మాన్యుఫాక్చరింగ్ డేట్, ఎక్స్‌పైరీ వివరాలు తెలుస్తాయని వివరించారు. ఎక్సైజ్ సూపరిండెంట్ మణికంఠ మాట్లాడుతూ, "ఈ యాప్ ఆధారంగా ప్రజలు నకిలీ మద్యం గుర్తించి, సమస్యలు ఎదురైతే యాప్‌లోనే ఫిర్యాదు నమోదు చేయవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయి" అని తెలిపారు. కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎక్సైజ్ సీఐ సోమయ్య, సిబ్బంది, టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ట్రావెల్స్ బస్సు ప్రమాదంపై చీఫ్ విప్ జీవీ దిగ్భ్రాంతి

## మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన జీవీ ఆంజనేయులు

**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కర్నూలు సమీపంలో అగ్నికి ఆహుతి కావడం చాలా బాధాకరమని, అగ్నిప్రమాదంలో చాలామంది చనిపోవడం బాధకలిగించిందన్నారు. ఈ విషయం తెలిసిన వెంటనే చాలా దిగ్భ్రాంతికి గురయ్యానని, సంఘటన చాలా హృదయ విదారకంగా ఉందని, కొంతమంది నిద్రలోనే సజీవదహనమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరమని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, భగవంతుడు ఆ కుటుంబాలకు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.



# బంతి పూల ధర పతనం! వర్తకుల కోసం ఎదురు చూస్తున్న గిరిజన మహిళ



ఏజెన్సీలో బంతి పూలకు గిరాకీ తగ్గింది. గతవారం పది కిలోల పూల బుట్ట రూ.200 నుంచి రూ.250లకు గిరిజన రైతుల వద్ద వ్యాపారులు కొనుగోలు చేశారు. ఈ వారం కేవలం రూ.50లకు మాత్రమే విక్రయించారు. దీంతో గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో పాడేరు, హుకుంపేట, జి.మాడుగుల మండలాల్లో అధిక విస్తీర్ణంలో గిరిజన రైతులు బంతిపూల సాగు చేస్తున్నారు. మూడు మండలాల్లోని బంతి పూలను పాడేరులో ప్రతి రోజు జరిగే 'బంతి పూల మార్కెట్'లో క్రయవిక్రయాలు జరుగుతుంటాయి. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, నర్సీపట్నం, తుని, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు ప్రాంతాలకు చెందిన వర్తకులు ఇక్కడికి వచ్చి వాటిని కొనుగోలు చేసి, బస్తాల్లో ప్యాక్ చేసి ఆయా ప్రాంతాలకు వాహనాల్లో రవాణా చేసుకుంటారు.

ఘోరంగా పతనమైన ధర

ప్రస్తుతం బంతి పూల ధర ఘోరంగా పతనమైందని రైతులు ఆవేదన చెందుతున్నారు. శుక్రవారం పాడేరు మార్కెట్‌లో బుట్ట పూలు రూ.50లకు మించి అమ్ముకోలేని దుస్థితి ఏర్పడింది. అలాగే కొనుగోలుదారుల కోసం గిరిజనులు ఎదురుచూశారు. దసరా ఉత్సవాలు, భవానీ మాలధారణ చేసిన భక్తులున్న సమయాల్లో బంతిపూలకు మంచి డిమాండ్ ఉండేది. ప్రస్తుతం ఆ సీజన్ ముగియడంతో పాటు వర్షాల కారణంగా ఇతర ప్రాంతాలకు చెందిన వర్తకులు రాకపోవడంతో డిమాండ్ లేకుండా పోయిందని గిరిజన రైతులు తెలిపారు. అయితే ఒడిశా, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల నుంచి వర్తకులు వస్తే ధర రెట్టింపుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అల్పపీడన ప్రభావంతో ఇతర ప్రాంతాలకు చెందిన వర్తకులు అంతగా రాలేదని రైతులు తెలిపారు.

మన్యం పూలకు భలే డిమాండ్

ఏజెన్సీలో సహజ సిద్ధంగా సాగయ్యే బంతి పూలకు ఇతర ప్రాంతాల్లో చాలా డిమాండ్ ఉంది. ఎందుకంటే.. ఇతర ప్రాంతాల్లో పూలు కోసిన రెండు, మూడు రోజుల్లో వాడిపోతాయి. దీంతో కొనుగోలు చేసిన పూలను ఇతర ప్రాంతాల్లోని మార్కెట్‌లకు సకాలంలో రవాణా చేయకపోతే వర్తకులు నష్టపోయే అవకాశముంది. అదే ఏజెన్సీలోని పువ్వులైతే కోసిన వారం రోజులకు గాని వాడిపోవు. అందువల్ల ఇక్కడ కొనుగోలు చేసిన పూలను ఎక్కడికైనా ఎటువంటి భయం లేకుండా రవాణా చేసుకోవచ్చుననే ?ధీమాతో వర్తకులు వాటిని కొనుగోలు ఎగబడుతుంటారు. అయితే ప్రస్తుతం అందుకు భిన్నమైన పరిస్థితి ఏర్పడడంతో గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**క్రైమ్ కౌంటర్  పల్నాడు జిల్లా బ్యూరో ఎం రవి**నరసరావుపేట అక్టోబర్ 24 పల్నాడు జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో సీజనల్ హాస్టల్స్ ప్రారంభించేందుకు అర్హత గల స్వచ్ఛంద సంస్థలు మరియు స్వయం సహాయక సంఘాల నుండి దరఖాస్తులు ఎం రవిచేసుకోవచ్చని అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఎన్.చంద్రకళ శుక్రవారం తెలిపారు.సమగ్ర శిక్ష పల్నాడు జిల్లా  స్వచ్ఛంద సంస్థలు, స్వయం సహాయక సంఘాలు 27 అక్టోబర్ 2025 నుండి1 నవంబర్ 2025వ తేదీ వరకు వారి దరఖాస్తులను సమగ్ర శిక్ష పల్నాడు జిల్లా కార్యాలయం నందు సమర్పించవలసిందిగా శ్రీమతి ఎల్. చంద్రకళ, జిల్లా విద్యాశాఖాధికారిణి మరియు అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్, సమగ్ర శిక్ష, పల్నాడు వారు ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లాలో విద్యార్థుల తల్లిదండ్రులు వారి పనుల నిమిత్తం వేరే ప్రాంతాలకు వెళ్లడం జరుగుతుందని అలా వెళ్ళిన తల్లిదండ్రుల యొక్క పిల్లలకు మూడు నెలలపాటు సీజనల్ హాస్టల్ ఏర్పాటు చేసి వారు విద్యను కొనసాగించే విధంగా చేయడం కోసం సమగ్ర శిక్ష. అమరావతి వారి నియమ నిబంధన ప్రకారం ఈ సీజన్ల హాస్టల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ దరఖాస్తులు సమర్పించడానికి గడువు తేది: 1 నవంబర్ 2025. దీనికి సంబంధించి అదనపు సమాచారాన్ని జిల్లా ప్రాజెక్టు కార్యాలయం సమగ్ర శిక్ష పల్నాడు వారి కార్యాలయం లో జిల్లా %ూూ% కోఆర్డినేటర్ శ్రీ.%ఖ%.శ్రీనివాసరావు–8074499649 నుండి పొందవచ్చు.

1. సంస్థ 1860 సొసైటీల రిజిస్ట్రేషన్ చట్టం కింద చట్టబద్ధంగా నమోదు చేయబడి ఉండాలి.
2. సొసైటీల రిజిస్ట్రేషన్ గల ఎన్జీవోలు మరియు ఎస్ హెచ్ జి లు మాత్రమే అర్హులు.
3. దరఖాస్తు సమర్పించే తేదీ నాటికి కనీసం మూడు సంవత్సరాలు ఉనికిలో ఉండి ఉండాలి.
4. దరఖాస్తు సమయంలో ఎన్జీవో పై ఎటువంటి కేసులు పెండింగు లో ఉ ండకూడదు.
5. ఎన్జీవోలు ప్రాథమిక మౌలిక సదుపాయాలు, హాస్టల్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు కలిగి ఉండాలి.
6. లభ్యత మరియు ప్రాథమిక బోధన సహాయాలు మౌలిక సదుపాయాలను మండల విద్యాశాఖ అధికారులు ధ్రువీకరించాలి.
7. ఎన్జీవోలు 1961 ఆదాయ పన్ను చట్టం ప్రకారం మినహాయింపులు కలిగి ఉండాలి.
8. దర్పణ్ లో రిజిస్టర్ అయి ఉండాలి. ఇంకా సమగ్ర శిక్ష ఇతరనిబంధనలు అనుసరిస్తూ ఉండాలి.

## ప్రజా దర్బార్ లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ

**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ లో ప్రభుత్వ చీఫ్ విప్  జీవీ ఆంజనేయులు  పాల్గొన్నారు.నియోజకవర్గంలోని పలు మండలాల నుండి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల విజ్ఞప్తులను సావధానంగా ఆలకించిన జీవీ , వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, ప్రతి ఒక్కరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజా దర్బార్ ద్వారా ప్రజలకు మరింత చేరువయ్యే అవకాశం లభిస్తుందని, వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడం వల్ల సత్వర పరిష్కారం సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు  నాయకులు, తదితరులు  పాల్గొన్నారు.

## వేటపాలెం ఎస్సై జనార్ధన్ నుండి దివ్యాంగులకు శుభవార్త




**వేటపాలెం, క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం:**మానవతా దృక్పథంతో వేటపాలెం పోలీస్ స్టేషన్ సిబ్బంది ఒక విశేషమైన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దివ్యాంగుల సౌకర్యార్థం స్టేషన్ పరిధిలో రోప్‌వే సదుపాయం ఏర్పాటు చేశారు. నడవలేని దివ్యాంగులు సులభంగా పోలీస్ స్టేషన్‌కి చేరుకునేలా ఈ సదుపాయాన్ని రూపొందించారువేటపాలెం పోలీస్ స్టేషన్ ఎస్సై జనార్ధన్ మాట్లాడుతూ %–% “నడవలేని లేదా స్వయంగా స్టేషన్‌కి రాలేని దివ్యాంగులు ఎవరైనా తమ సమస్య లేదా ఫిర్యాదు గురించి సమాచారం పంపితే, నేను స్వయంగా వారి వద్దకు వెళ్లి పిటిషన్ స్వీకరిస్తాను. ప్రతి ఫిర్యాదును సవ్యంగా విచారించి న్యాయం చేయడం మా బాధ్యతగా భావిస్తున్నాం” అని పేర్కొన్నారు. ఈ వినూత్న ఆలోచనతో పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసం మరింత పెరిగిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. దివ్యాంగులు పోలీస్ శాఖ ఈ మానవతా సేవను ప్రారంభించడాన్ని హృదయపూర్వకంగా అభినందించారు.



## నకిలీ మద్యం నివారణకు ప్రత్యేక చర్యలు : ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య






**చీరాల,క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం :**నకిలీ మద్యం విక్రయాలను అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని చీరాల శాసనసభ్యులు ఎం.ఎం.కొండయ్య తెలిపారు. మద్యం వినియోగదారుల భద్రత కోసం ఎక్సైజ్ శాఖ రూపొందించిన ‘సురక్షా యాప్ క్యూఆర్ కోడ్’ పోస్టర్‌ను శుక్రవారం చీరాల గడియార స్తంభం వద్ద ఎమ్మెల్యే అధికారులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ప్రతి మద్యం సీసాపై ముద్రించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా అది అసలైనదో కాదో సులభంగా తెలుసుకోవచ్చు. నాణ్యమైన మద్యం విక్రయాల కోసం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోంది” అని తెలిపారు.

మద్యం సీసాలు కొనుగోలు చేసే ప్రతీ వ్యక్తి క్యూఆర్ కోడ్‌ను తప్పనిసరిగా ధృవీకరించాలని ఆయన సూచించారు. నకిలీ మద్యం వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉందని, దానిని పూర్తిగా అరికట్టడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## సురక్ష' యాప్‌పై అవగాహన కార్యక్రమం లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ,మక్కెన,రాయల్




**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** వినుకొండ పట్టణంలో అక్రమ, కల్తీ మద్యం వినియోగాన్ని అరికట్టేందుకు, ప్రజా భాగస్వామ్యాన్ని పెంచే లక్ష్యంతో ‘ఏపీ ఎక్సైజ్ సురక్ష మొబైల్ యాప్’పై అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్  జీవీ ఆంజనేయులు  పాల్గొన్నారు. వినుకొండ మున్సిపల్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆర్.కె. వైన్ షాప్ వద్ద ఈ కార్యక్రమం జరిగింది. చీఫ్ విప్ జీవీ  మాట్లాడుతూ, ప్రతి మద్యం సీసాపై ఉండే క్యూఆర్ కోడ్‌ను వినియోగదారులు తప్పనిసరిగా ‘ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్’లో స్కాన్ చేసి, మద్యం నాణ్యతను తనిఖీ చేసుకోవాలని కోరారు. తద్వారా కల్తీ మద్యాన్ని గుర్తించడం, అక్రమ మద్యం అమ్మకాలను అరికట్టడం సాధ్యమవుతుందని తెలిపారు. కల్తీ మద్యం గురించి వినిపిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను రాయల్ కూటమి నాయకులు అధికారులు  తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మారెడ్డి కుమారుడికి ఆశీస్సులు అందజేసిన కొమ్మలపాటి మాధవిలత



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :**  మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి  పెద్ద కుమారుడు  వివాహ మహోత్సవం సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ సతీమణి కొమ్మాలపాటి మాధవిలత తదితరులు

## జూలకంటి బ్రహ్మారెడ్డి కుమారుడి వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే శ్రావణ్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం :**  గుంటూరు శ్రీ కన్వెన్షన్లో జరిగిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి  కుమారుడి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ మరియు ఉమ్మడి గుంటూరు జిల్లాల తెదేపా నాయకులు పెదకూరపాడు నియోజకవర్గం పెదకూరపాడు గ్రామానికి చెందిన  నెలకూదిటి బుజ్జి

## గుంటూరు కలెక్టర్ గారిని కలిసిన శాసన సభ్యులు కన్నా గారు






**గుంటూరు**  గుంటూరు పట్టణం  జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు . గుంటూరు జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి తమిమ్ అన్సారీయా గారిని  కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన .సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ కన్నా లక్ష్మి నారాయణ  గారు

# సినిమా



## రెండోసారి తల్లికాబోతున్న టాలీవుడ్ నటి..

దీపావళి పండగను పురస్కరించుకుని టాలీవుడ్ ప్రముఖ నటి గుడ్ న్యూస్ చెప్పింది. తాను రెండోసారి తల్లికాబోతున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ఈ మేరకు బేబీ బంప్ తో ఉన్న ఫొటోలను ఇన్ స్టా గ్రామ్ లో షేర్ చేసింది. దీంతో కొద్ది క్షణాల్లోనే ఈ ఫొటోలు వైరల్ గా మారాయి. పలువురు సినీ, బుల్లితెర ప్రముఖులు, సి నీ అభిమానులు, నెటిజన్లు ఈ నటికి అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతున్నారు. మరి ఇంతకీ పై ఫొటోలో ఉన్నదెవరో గుర్తు పట్టారా? 2002లో తేజ తెరకెక్కిన ప్రేమకథా చిత్రం జయం. ఇందులో నితిన్, సదా హీరో, హీరోయిన్లుగా నటించారు. ఇద్దరికి మొదటి సినిమానే అయినా అద్భుతంగా నటించారు. మూవీ కూడా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. ఇదే జయం సినిమాలో చాలా మంది ఆర్టిస్టులు నటించారు. గోపీచంద్ విలన్ గా ఆకట్టుకున్నాడు. శివకృష్ణ, ప్రసాద్ బాబు, ధర్మవరపు సుబ్రమణ్యం, సుమన్ శెట్టి, రాళ్ల పల్లి, దువ్వాసి మోహన్ ఇలా చాలామంది నటులు కనిపించారు. అలాగే హీరోయిన్ సదా చెల్లెలిగా ఒక చైల్డ్ ఆర్టిస్ట్ కూడా అద్భుతంగా నటించింది. సినిమాలో తన నటనకు కూడా మంచి మార్కులు పడ్డాయి. ఆ చైల్డ్ ఆర్టిస్ట్ మరెవరో కాదు సీరియల్, సినిమాల్లో నటిగా గుర్తింపు తెచ్చుకున్న జయలక్ష్మి కూతురే. తన పేరు యామిని శ్వేత.జయం' సినిమాలో నటించడాని కంటే ముందు చాలా సీరియల్స్‌లో నటించింది యామిని. ఈ క్రేజ్ తోనే జయం సినిమాకు ఎంపికైంది. తన నటనకు ఏకంగా నంది అవార్డు కూడా అందుకుంది. అయితే దీని తర్వాత పెద్దగా సినిమాల్లో కనిపించలేదీ అందాల తార. ఉత్సాహం, అనగనగా ఓ కుర్రాడు తదితర సినిమాలు చేసిన తర్వాత పూర్తిగా చదువుపై దృష్టి సారించింది. విదేశాల్లో మాస్టర్స్ పూర్తి చేసి అక్కడే ఉద్యోగం చేసింది. ఆ తర్వాత పెళ్లి చేసుకుని విదేశాల్లోనే సెటిలైపోయింది. కొన్నేళ్ల క్రితం ఈ దంపతులకు ఒక కూతురు ఉంది. ఇప్పుడు మరోసారి గర్భం ధరించినట్లు శుభవార్త చెప్పింది.దీపావళి సందర్భంగా ఇన్ స్టా గ్రామ్ లో ఓ పోస్ట్ పెట్టిన యామినీ.. తన ఫ్యామిలీ ఫొటోలను షేర్ చేసుకుంది.ముగ్గురు





## ఏ టైంలో జామ పండ్లు తింటే సులువుగా బరువు తగ్గొచ్చో తెలుసా?

చౌకగా, అత్యంత సులభంగా లభించే పోషకమైన పండ్లలో జామ మొదటి వరుసలో ఉంటుంది. ఈ పండులో విటమిన్ సి,ఫైబర్ పుష్కలంగా ఉండటమే కాకుండా, ఇది యాంటీఆక్సిడెంట్లకు 'పవర్‌హౌస్' కూడా. జామను తీసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. జామకాయలో విటమిన్ సి, విటమిన్ ఎ, లైకోపీన్, పొటాషియం, ఫైబర్ వంటి అనేక ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఈ మూలకాలు వివిధ ముఖ్యమైన శరీర విధులు సజావుగా సాగడానికి సహాయపడతాయి. కానీ ఈ పండు పూర్తి ప్రయోజనాలు పొందాలంటే ఏ టైంలో తింటున్నారనేది కూడా చాలా ముఖ్యం.ఉదయం బ్రేక్‌ఫాస్ట్ తర్వాత లేదా మధ్యాహ్నం భోజనం ముందు

ఉదయం భారీ అల్పాహారం తర్వాత లేదా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య జామపండు తినడం చాలా మంచిది. ఈ సమయంలో జామపండు తినడం వల్ల శరీరంలో శక్తి ఉత్పత్తి అవుతుంది. జామపండులోని ఫైబర్, సహజ చక్కెరలు రోజంతా మీకు శక్తినిస్తాయి. దీనితో పాటు జీర్ణ ప్రక్రియ మెరుగుపడుతుంది. ఇది కడుపుని శుభ్రంగా ఉంచడానికి సహాయపడుతుంది. జీర్ణక్రియను పెంచడంలో కూడా పాత్ర పోషిస్తుంది.

భోజనానికి ముందు లేదా తర్వాత

జామపండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచడానికి సహాయపడుతుంది. భోజనానికి ముందు జామపండు తినడం వల్ల అతిగా తినడం నివారించవచ్చు. బరువు నియంత్రణలో కూడా చాలా సహాయపడుతుంది.

మధుమేహ వ్యాధిగ్రస్తులకు మధ్యాహ్నం చిరుతిండిగా

మధుమేహ వ్యాధిగ్రస్తులు మధ్యాహ్నం ఓ జామపండు తినాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. ఇందులో ఫైబర్ కంటెంట్ ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

తొక్కతో కలిపి నమిలి తినాలి

జామ తొక్క, గింజలలో అత్యధిక యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ ఉంటాయి. కాబట్టి దానిని బాగా కడిగి తొక్కతో కలిపి నమలి తినాలి. ఇది మంచి దంతాలు, చిగుళ్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా సహాయపడుతుంది.

రోజుకి ఒక జామ పండు చాలు

రోజూ ఒక మీడియం సైజు జామపండు తింటే సరిపోతుంది. ఎక్కువ జామపండు తినడం వల్ల ఒకేసారి చాలా ఫైబర్ శరీరంలోకి చేరి, కడుపులో అసౌకర్యం లేదా గ్యాస్ ఏర్పడవచ్చు.

చక్కెర జోడించడం వద్దు

జామ సహజంగానే తియ్యగా ఉంటుంది. దీన్ని జ్యూస్ చేసేటప్పుడు లేదా మరేదైనా విధంగా తినేటప్పుడు పొరపాటున కూడా దీనికి చక్కెరను జోడించవద్దు. ఇది పండు సహజ లక్షణాలను తగ్గిస్తుంది. కేలరీల కంటెంట్‌ను పెంచుతుంది.

సలాడ్ లేదా పెరుగుతో రుచిగా

జామపండును చిన్న ముక్కలుగా కోసి, ఫ్రూట్ సలాడ్ లేదా పెరుగుతో కలిపి తినడం వల్ల దాని పోషక విలువలు మరింత పెరుగుతాయి.



## ఈ నూనెను గుర్తుపట్టారా?

నేటి జీవన శైలి కారణంగా చాలా మందికి విపరీతంగా జుట్టు ఊడిపోతుంది. ఇందుకోసం రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. మరికొందరు ఖరీదైన ట్రీట్‌మెంట్లు కూడా తీసుకుంటూ ఉంటారు. కానీ జుట్టు సమస్యలను పరిష్కరించడానికి కొన్ని ఇంటి నివారణ చిట్కాలను అనుసరించవచ్చు. వివిధ అధ్యయనాల ప్రకారం జుట్టు సంరక్షణలో రోజ్మేరీ ఆయిల్ అద్భుతంగా పనిచేస్తుందని నిరూపించాయి. రోజ్మేరీ నూనె ఎసెన్షియల్ నూనె కాబట్టి, దానిని నేరుగా జుట్టుకు రాయకూడదు. దీనిని ఎల్లప్పుడూ 'క్యారియర్ ఆయిల్' లేదా సాధారణ నూనెతో కలిపి వాడాలి. ఇందుకోసం ముందుగా ఈ మిశ్రమాన్ని తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని తయారు చేయడానికి మీకు కావల్సిన పదార్థాలు ఏవంటే.. కొబ్బరి నూనె లేదా జోజోబా నూనె లేదా ఆలివ్ నూనె వంటి ఏదైనా ఓ రకం నూనె ఒక టీస్పూన్ తీసుకోవాలి. దానితో 2 నుంచి 5 చుక్కల రోజ్మేరీ నూనెను వేసి బాగా కలుపుకోవాలి.ఈ మిశ్రమాన్ని నేరుగా తలపై సున్నితంగా మసాజ్ చేయాలి. రక్త ప్రసరణ పెంచడానికి చేతివేళ్లతో వృత్తాకార కదలికలలో 5-10 నిమిషాలు మసాజ్ చేయాలి. ఈ నూనెను జుట్టుకు పట్టించి కనీసం 30 నిమిషాల నుంచి 1 గంట వరకు ఉంచుకోవాలి. ఉత్తమ ఫలితాల కోసం చాలా మంది దీనిని రాత్రిపూట అప్లై చేసి మరుసటి రోజు షాంపూతో తలస్నానం చేస్తుంటారు.

మీకు కావాలంటే షాంపూతో పాటు రోజ్మేరీ నూనెను కూడా తలకు అప్లై చేసుకోవచ్చు. ఇందు కోసం రోజువారీ షాంపూ లేదా కండిషనర్ బాటిల్‌లో రోజ్మేరీ నూనెను కలపకూడదు. బదులుగా షాంపూ చేసేటప్పుడు అరచేతిలో అవసరమైన మొత్తంలో షాంపూ తీసుకొని అందులో 2 నుంచి 3 చుక్కల రోజ్మేరీ ఎసెన్షియల్ ఆయిల్ కలిపి తలకు అప్లై చేసుకోవాలి. షాంపూ చేసేటప్పుడు సున్నితంగా మసాజ్ చేసి, ఆపై నీటితో శుభ్రం చేసుకుంటే సరిపోతుంది. ఈ నూనె జుట్టు జిడ్డుగా అనిపించకుండా చేస్తుంది.

## సిడ్నీలో కింగ్ హ్యాట్రిక్ కొడతాడా.. అలా చేస్తే కోహ్లీ పేరు మీద భారీ చెత్త రికార్డు

భారత్, ఆస్ట్రేలియా మధ్య వన్డే సిరీస్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. ఈ సిరీస్‌లో చివరి వన్డే మ్యాచ్ కోసం టీమిండియా సిడ్నీ చేరుకుంది. ఈ మ్యాచ్‌లో అందరి దృష్టి మరోసారి టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ పైనే ఉంది. ఎందుకంటే, గత రెండు వన్డేల్లో కోహ్లీ పరుగుల ఖాతా తెరవకుండానే డకౌట్ అయ్యాడు. ఒకవేళ సిడ్నీలో జరిగే మూడవ వన్డేలో కూడా విరాట్ సున్నా పరుగులకే ఔటైతే, అనవసర రికార్డును తన పేరు మీద లిఖించుకునే ప్రమాదం ఉంది.భారత్-ఆస్ట్రేలియా సిరీస్‌లో విరాట్ కోహ్లీ ఇప్పటి వరకు ఖాతా తెరవలేకపోయాడు. పెర్త్, ఆడిలైడ్ వన్డేలలో అతను సున్నా పరుగులకే ఔటయ్యాడు. ఒకవేళ విరాట్ కోహ్లీ సిడ్నీలో కూడా సున్నా పరుగులకే ఔటైతే, వన్డే క్రికెట్ చరిత్రలో వరుసగా మూడు సార్లు సున్నా పరుగులకే ఔటైన ఆరో భారత బ్యాట్స్‌మెన్‌గా నిలవనున్నాడు. ఈ జాబితాలో ఇప్పటికే సచిన్ టెండూల్కర్, సూర్యకుమార్ యాదవ్, అనిల్ కుంబ్లే, జహీర్ ఖాన్, ఇషాంత్ శర్మ వంటి దిగ్గజాలు ఉన్నారు. వన్డే క్రికెట్ చరిత్రలో ఏ భారత ఆటగాడు కూడా ఒకే సిరీస్‌లో వరుసగా మూడు సార్లు డకౌట్లు అయిన దాఖలాలు లేవు.ఒకవేళ సిడ్నీలో విరాట్ కోహ్లీ సున్నా పరుగులకే ఔటైతే, ఒకే వన్డే సిరీస్‌లో వరుసగా మూడు డకౌట్లు సాధించిన తొలి భారత ఆటగాడిగా చెత్త రికార్డును తన పేరిట లిఖించుకుంటాడు. విరాట్ కోహ్లీ సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో మునుపటి ప్రదర్శన కూడా అంతగా బాగోలేదు. ఇది కోహ్లీ అభిమానులకు కాస్త ఆందోళన కలిగిస్తోంది. కోహ్లీ సిడ్నీలో ఆడిన 7 వన్డే మ్యాచ్‌లలో కేవలం 146 పరుగులు మాత్రమే చేశాడు. అతని సగటు 25 కంటే తక్కువగా ఉంది. ఈ పేలవమైన గణాంకాలు మూడో వన్డేపై ఒత్తిడిని పెంచుతున్నాయి. గత రెండు మ్యాచ్‌లలో కోహ్లీ రెండు వేర్వేరు బంతులకు ఔటయ్యాడు. బయటకు వెళ్తున్న బంతికి, అలాగే లోపలికి వస్తున్న బంతిని కూడా అర్థం చేసుకోలేక వికెట్ కోల్పోయాడు. వన్డే క్రికెట్‌లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో సున్నా పరుగులకు ఔటైన ఆటగాళ్ల జాబితాలో పలువురు దిగ్గజాల పేర్లు ఉన్నాయి. సచిన్ టెండూల్కర్ (భారత్), రికీ పాంటింగ్ (ఆస్ట్రేలియా), టామ్ లాథమ్ (న్యూజిలాండ్), లాన్స్ క్లూజ్నర్ (దక్షిణాఫ్రికా), సూర్యకుమార్ యాదవ్ (భారత్), షోయబ్ మాలిక్ (పాకిస్థాన్) వంటి గొప్ప ఆటగాళ్లు కూడా ఈ డకౌట్ హ్యాట్రిక్‌ను నమోదు చేశారు.



## నీ బెదిరింపులు నా దగ్గర కాదు.. లీగల్ నోటీస్ చింపి నఖ్వీ మొఖాన కొట్టిన పిఎస్ఎల్ జట్టు యజమాని

పాకిస్థాన్ క్రికెట్ బోర్డు, పాకిస్థాన్ సూపర్ లీగ్ ఫ్రాంచైజీ యజమానుల మధ్య వివాదం ఇప్పుడు బజారున పడింది. ముల్తాన్ సుల్తాన్స్ జట్టు యజమాని అలీ తారీన్, పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీకి ఎదురు తిరిగారు. పీసీబీ పంపిన లీగల్ నోటీసును అలీ తారీన్ సరాసరి కెమెరా ముందు చింపివేశారు. ఒక పాడ్‌కాస్ట్‌లో పీఎస్ఎల్ నిర్వహణపై అలీ తారీన్ చేసిన విమర్శలకు గాను, పీసీబీ ఆయనకు లీగల్ నోటీసు పంపింది. లీగ్ నిర్వహణ అసమర్థంగా ఉందని విమర్శించిన తారీన్‌పై పీసీబీ ఎలాంటి చర్యలు తీసుకునేందుకు సిద్ధమైంది, తారీన్ ఎలా స్పందించారో చూద్దాం.ముల్తాన్ సుల్తాన్స్ ఫ్రాంచైజీ యజమాని అయిన అలీ తారీన్, ఇటీవల ఒక పాడ్‌కాస్ట్ కార్యక్రమంలో పీఎస్ఎల్ నిర్వహణపై తీవ్ర విమర్శలు చేశారు. అలీ తారీన్ మాట్లాడుతూ పీఎస్ఎల్‌ను అసమర్థ వ్యక్తులు నిర్వహిస్తున్నారని, అందుకే ఈ లీగ్ ఇప్పుడు ప్రపంచంలో ఐదో లేదా ఆరో లెవల్ లీగ్‌గా మారిపోయిందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై ఆగ్రహించిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డు, పీఎస్ఎల్‌ను విమర్శించినందుకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ అలీ తారీన్‌కు లీగల్ నోటీసును పంపింది.పీసీబీ లీగల్ నోటీసు పంపిన తరువాత, అలీ తారీన్ ఒక వీడియోను సోషల్ మీడియాలో విడుదల చేసి, ఆ వివాదాన్ని మరింత పెంచారు. ఆ వీడియోలో తారీన్ మాట్లాడుతూ.. తాను క్షమాపణ చెప్పకపోతే, ముల్తాన్ సుల్తాన్స్ జట్టుతో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేస్తామని, తనను వ్యక్తిగతంగా బ్లాక్‌లిస్ట్ చేస్తామని పీసీబీ బెదిరించిందని వెల్లడించారు.

"మీరు (పీసీబీ మేనేజ్‌మెంట్) ఇలాంటి బెదిరింపు మెసేజులు పంపితే నేను మౌనంగా ఉంటానని అనుకుంటే అది మీ అపోహే. నాకు ఈ లీగ్‌పై మీకంటే ఎక్కువ ప్రేమ ఉంది. ఈ లీగ్ మనందరిది, అభిమానులది, మొత్తం పాకిస్థాన్‌ది" అని తారీన్ పీసీబీకి గట్టిగా సమాధానం ఇచ్చారు. తన వీడియో మెసేజ్ చివరిలో అలీ తారీన్, పీసీబీ లీగల్ నోటీసును తన చేతుల్లోకి తీసుకుని సంచలన నిర్ణయం తీసుకున్నారు.



Printed by katikala Vara Prasad. Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.